# నేను - నా ప్రభువు

రచన

రెవ. జాన్ సోమయ్య

నేను - నా ప్రభువు

రచన
రెవ. జాన్ సోమయ్య

ప్రథమ ముద్రణ
మార్చి 2007

కాపీలు
2000

వెల :

ప్రచురణ :

# తొలిపలుకు

# నేను - నా ప్రభువు

ప్రభువునందు ప్రియ సహోదరీ సహోదరులకు,

మన ప్రభువును రక్షకుడైన యేసుక్రీస్తు ప్రశస్త నామములో మీకు నా శుభ వందనములు. దేవుడు తనకృపా కనికరముచే గత 50 సంవత్సరాల (1957-2007) నా ఆత్మీయ జీవిత ప్రయాణంలో చేసిన అద్భుత కార్యములు, మేలులు, పరిచర్యలో నన్ను వాడుకొనిన విధానము గూర్చి వ్రాసి మీ ముందుంచుటకు నన్ను ప్రేరేపించియున్నారు.

నేను ఒక భక్తిగల క్రైస్తవ కుటుంబములో జన్మించితిని. ప్రభువు నందు నిద్రించిన నా ప్రియ తండ్రిగారు ఆదినములలో చెన్నై (ఇండియా) లోని " యెహోవా షమ్మా " సంఘమునందు సంఘ పెద్దగా నుండెడివారు. దేవుని భయములో నా తల్లి దండ్రులు నన్ను పెంచిన కారణాన్న, చిన్ననాటి నుండి క్రమము తప్పకుండా 'సండే స్కూలు' లో పాలుపొందే అలవాటు నాకుండెడిది. అయినను, నాకు 8సం॥లకు వయస్సు వచ్చేవరకు యేసుక్రీస్తును నా స్వరక్షకునిగా స్వీకరించిన అనుభవము నాకు లేకపోయెను.

1957 సం॥రం ఏప్రియల్ 19వ తేదీ. ఆరోజు శుభ శుక్రవారం (గుడ్‌ఫ్రైడే). అప్పుడు నా వయస్సు 9 సం॥లు ఆ సాయంకాలం వాడుక చొప్పున మా కుటుంబమంతా ఆరాధనకు కూడుకొన్న సమయం. క్రీస్తు కలువరి సిలువ శ్రమలను గూర్చిన "నిరాకరా ! సురూపుడా!" అను ఒక తెలుగు కీర్తన పాడుచుండగా,



యేసు సర్వలోక పాపముల కొరకే గాక, వ్యక్తి గతముగా నా పాపముల కొరకునూ మరణించెనన్న సత్యం నా హృదయాన్ని తాకగా దానిని గ్రహించిన నేను కన్నీటితో దుఃఖించనారంభించాను. కీర్తన పాడుట ముగించిన పిదప నా తండ్రిగారు బైబిలు నుండి 'పేతురు-యేసును ఎరుగనని ముమ్మారు బొంకిన వాక్యభాగమును చదివిరి. నేను నా పాపములను ఒప్పుకొని, యేసుక్రీస్తును నా స్వరక్షకునిగా స్వీకరించనంత వరకు, నేనునూ పేతురు వలెనే యేసును ఎరుగనన్నట్లే వున్నానన్న సత్యాన్ని, దేవుడు తన కృపలో నేను గ్రహించేటట్లు చేసాడు. వాక్యపతనం తదుపరి ప్రార్థించే అవకాశం నాకు రాగా, నేను మోకరిల్లి ప్రార్థిస్తూ యుండగా నేను చేసిన ప్రతి పాపమును తెరపై ఒకదాని తరువాత ఒకటిగా దేవుడు చూపుచుండగా వాటిని ఒక్కొక్కటిగా తన సన్నిధిలో పశ్చాత్తాపపడి ఒప్పుకొనే కృపను ఆయన నాకనుగ్రహించాడు.

యేసుక్రీస్తును నా స్వంత రక్షకునిగా అంగీకరించి, నా పాపములను యేసు రక్తములో కడుగుకొనగా పాప క్షమాపణ పొందిన వెంటనే గొప్ప సమాధానము మరియు చెప్పనశక్యమైన ఆనంద సంతోషములతో నా హృదయము నిండినది. ఇదియే గాక, పరలోకములోని జీవగ్రంథములో నా పేరు లిఖించ బడిందన్న ఆయన వాక్య వాగ్దానము నాకు అనుగ్రహించబడెను. ప్రభువైన యేసుక్రీస్తు నామమునకే మహిమ కలుగును గాక!

ఈ రక్షణానుభవము తరువాత ఇంటినుండి వెలుపలికి వచ్చి

అమాయకత్వముతో ఆ క్షణమందే యేసురాకడ జరుగునేమోయని ఆకాశమువైపు ఆశతో తేరి చూచుచుంటిని. నేరుగా మధ్యాకాశమునకు కొనిపోబడి, నా ప్రభువుతో ఉండుట ఎంత అద్భుతముగా ఉండునోకదా! అని తలంచుచుంటిని. కాని ఆ విధముగా జరుగలేదు. నా మంచి స్నేహితుడెవరైననూ వచ్చి, నన్ను చంపిన యెడల నేను నేరుగా పరలోకము నాదేవుని సన్నిధికి వెళ్ళెదను కదా! అన్న తలంపుతో అటువంటి స్నేహితుని కొరకు సహితము వెదకుచుంటిని. అయితే ఈ రెండునూ జరుగని కారణాన్న, నేను ఒక సత్యమును తెలుసుకొంటిని. దేవుడు మనకు ఈ రక్షణ అనుగ్రహించినది-నేరుగా పరలోకమునకు కొనిపోవుటకు కాదుగాని, ఆయన రాకడ వరకు ఈ లోకములో ఆయనకు సాక్షులుగా జీవించుటకే అనే సత్యాన్ని గ్రహించితిని. అందుచేత నా జీవితములో దేవుడు తన చిత్తము నెరవేర్చుట ద్వారా ఆయనకు మహిమ తెచ్చుటకు నన్ను ఒక పాత్రగా ఏర్పరచుకున్నందుకు అసమానుడైన ఆయనకు వందనములు చెల్లించుచున్నాను.

నేను రక్షించబడిన ఆనాటి నుండి ఈనాటి వరకు (2007) నా 50 సం॥రాల ఆత్మీయ జీవితములో మరియు ఆయన పరిచర్యలోని నా అనుభవాలను దేవుని మహిమార్థం మీముందుంచుచున్నాను. అయోగ్యుడనైన నన్ను యోగ్యునిగా తీర్చి తన సేవలో వాడుకొన్న దేవుడు, మిమ్మునూ ఇంతకంటే ఘనముగా వాడుకొనగలడని మిమ్మును ప్రోత్సహించుటకే గాని అతిశయముతో



చెప్పుచున్నది కాదు. ఎందుకనగా నేను చేయగలగినది నా శక్తిమేర చేసియుంటిని, చేయవలసినంతగా అనేకమార్లు చేయలేకపోతిని. నా 22వ సంవత్సరములో 'యెహోవా షమ్మా, చెన్నై' సంఘమున నీటి బాప్తీస్మ కార్యక్రమములో సాక్ష్యమిచ్చితిని.

ఈ 50 సం॥రాల నా ఆత్మీయ ప్రయాణములో నాకు తోడుగా ఉండి నన్ను బలపరచి తన సేవలో వాడుకొన్న దేవుని హృదయమారా స్తుతిస్తున్నాను. నాకు సహకరించి, నాకు నేర్పించి, తర్ఫీదు చేసి దేవుని మహిమ కొరకైన ఒక పాత్రగా నుండుటకు కారణమైన నా తోటి విశ్వాసులకు, దేవుని సేవకులకు, నా కుటుంబికులకు, నా స్నేహితులకు నా హృదయ పూర్వక వందనములు తెలియజేయుచున్నాను. నా తొల్లిటి దినాల నుండి నన్ను అనేకరీతులుగా ప్రోత్సహించి, వెన్నుతట్టి ఆయన సేవలో వాడబడుటకు ప్రేరణనిచ్చిన వారికందరికి పేరు పేరున నా ప్రేమపూర్వక వందనములు తెలియజేయుచున్నాను. నా ఆత్మీయ జీవితములో నాకు ప్రేరణనిచ్చి, ప్రోత్సహించి, దేవుని కొరకు వాడబడి ఆయన చిత్తమును నేరవేర్చుటకు కారకులైన కొందరి ప్రియులను గూర్చి నాకు జ్ఞాపకమున్నంత మట్టుకు ఈ క్రింద క్లుప్తముగా ఉదహరించుచున్నాను. వారెవరనగా.....

1. నా బాల్యం నుండి నేను దేవునియందు భయభక్తులతో జీవించ నేర్పిన నా ప్రియ తల్లిదండ్రులు కీ.శే. సహో. భాస్కరరావు మరియు సంతోషమ్మ దంపతులు.

2. నా ప్రియ నా కుటుంబ సహోదరులు సుదర్శనరావు, జేమ్సు, పీటర్, ఏండ్రూస్, అబ్రహాము, ఎబినేజరు, ప్రభుదాసు మరియు సహోదరీలు హెప్సీ, జెహోషెబా, ఎస్తేరు, బ్యూలా, జాయ్, జెరుషా, మరియు భాగ్యం. వీరు,వీరి సంతానము నన్ను ఎంతో ప్రేమించుటయే గాక నాకు అమూల్యమైన సలహాలనిచ్చిరి.

3. నా ప్రియ సతీమణి జోహన్నా యొక్క తల్లిదండ్రులైన కీ॥శే॥ సహో.మోజెస్–సుందరమ్మ దంపతులు. నా మామగారైన మోజెస్ గారు 1971 సం॥లో తెలుగు క్రైస్తవ సంఘం కువైట్‌లో పరిచర్య చేయగా వారి సందేశములను తెలుగులోనికి అనువదించు ధన్యత నాకు కలిగెను.

4. సహో. ఆల్ఫ్రెడ్ జోసఫ్ మరియు ప్రభువునందు నిద్రించిన వారి సతీమణి మెర్సీజోసఫ్ – వీరు నన్ను కువైట్ తీసుకొని వచ్చుటలోను నా వివాహ విషయములోను ఎంతో సహకరించిరి. వీరి కుమార్తెలు, కుమారులు,మనుమలు, మనుమరాళ్ళు మమ్ములనెంతో ప్రేమించి ప్రభుపరిచర్యలో ప్రోత్సహించిన తీరు మరువరానిది.

5. కీ॥శే॥ సహో. భక్తసింగ్‌గారు మరియు యెహోవా షమ్మా సంఘ పెద్దలు, పరిచారకులు – నా 9 సం॥ వయస్సు నుండి 23 సం॥ల వయస్సు వరకు 13 సంవత్సరాలు పాటు వాక్య తర్ఫీదునిచ్చిరి. ప్రతివారం 3 దినాలు సాయంకాల సమయాలలో సంఘ కార్యక్రమాలలో పాలుపొందుటయే గాక



వారములో రెండు సాయంత్రములు వీధులలో ప్రసంగించుటలో నాకు ప్రత్యేక తర్ఫీదునిచ్చిరి. తదుపరి 1970 సం॥లో నేను కువైట్ వచ్చితిని.

6. కీ॥శే॥ సహో. ఎన్. ఫిలిప్పుగారు – ఆరాధన కూటములోను మరియు కువైట్ తమిళ్ క్రిష్టియన్ కాంగ్రిగేషన్‌లో పెద్దగా నున్న వీరు నన్నెంతో ప్రేమించి, ప్రోత్సహించి అనేకమార్లు వాక్య పరిచర్య చేయు ధన్యత కల్పించిరి.

7. అపొ. డా॥లివింగ్‌స్టన్ గద్దె – కువైట్ దేశమందు నేను కాలుమోపిన 1970 సం॥ల నుండి ఈనాటి (2007) వరకు నన్ను ఎంతో ప్రేమించి, కువైట్ తెలుగు క్రైస్తవ సంఘమందు, బెహరైన్‌లో సువార్త కార్యక్రమాలలోను, యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్, సుల్తానేట్ ఆఫ్ ఒమన్, ఖతార్ మొదలగు దేశముల యందు వారితో పాటు పరిచర్యలో పాలిభాగస్తుని చేసిన నా ఆత్మీయ జీవిత రూపశిల్పి. వారితో పాటు కలసి ఆంధ్ర రాష్ట్రములోని ఆనేక జిల్లాలలో గ్లోబల్ తెలుగు పరిచర్యల ద్వారా పరిచర్య చేయు భాగ్యం నాకు కలిగెను. వీరి ప్రోత్సహముతోనే కువైట్‌నందలి బైబిలు కళాశాల నందు బి.టి.హెచ్ (B.Th.) పూర్తి చేయుటయే గాక అదే కళాశాలకు అధ్యక్షుని హోదాలో ఇతర గల్ఫ్ దేశములయందు ఈ కోర్సును ప్రారంభించితిని. అంతేగాక ఆంధ్ర రాష్ట్రములో కొన్ని బైబిల్ కళాశాలలు దర్శించితిని. గుంటూరు నందలి ఆంధ్ర లూథరన్

సంఘమునకు నన్ను పరిచయం చేసిరి. రెండు సంధర్భాలలో పలుదేశముల యందు ప్రసారం చేయబడుచున్న తేజ. టి.వి. (Teja) ద్వారా వాక్య పరిచర్య చేయు అవకాశం నాకు కలిగెను.

8. డా॥ జాన్ బిల్‌మోరియా గారు – పైన పేర్కొనిన టెలివిజన్ కార్యక్రమాలలో పరిచర్య చేయుటలో నాకెంతో సహ కరించిరి.

9. సహోదరి మేరీయన్ జెన్నర్ – వీరు నన్ను కువైట్ నందలి “సన్‌షైన్ అవర్” (Son Shine Hour) సండేస్కూలు నకు పరిచయం చేయగా కొన్ని సంవత్సరములు అచ్చట పరిచర్య చేయు అవకాశం నాకు కలిగెను.

10. కీ॥శే॥ సహో.భక్తసింగ్ గారు – వీరు నన్ను, నాభార్య జోహన్నాను 1981 సం॥లో అమెరికా నందలి న్యూయార్క్ రాష్ట్రములోని సైరాకూస్‌లో జరిగిన అంతర్జాతీయ సభలకు మరియు అదే సం॥ ఫ్రాన్స్ నందు జరిగిన అంతర్జాతీయ సభలకు లండన్ ద్వారా కొనిపోయిరి. ఈ దేవుని సేవకుడే మా వివాహమును 1970లో జరిగించెను.

11. కీ॥శే॥ అపో.పి. యల్. పరంజ్యోతి గారు 1993సం॥లో అమెరికా దేశమందలి మేరిలాండ్ నందు జరిగిన అంతర్జాతీయ సభలకు పాలు పొందుటకు నన్ను కొనిపోవుటయే గాక వర్జీనియా రాష్ట్రమందలి అనేక సంఘములు దర్శించుటలో నాకు సహకరించిరి.

12. సహో. ఛార్లెస్ వెస్లీ గారు – 2000 సం॥లో దక్షిణ ఆఫ్రికాలో



“అంతర్జాతీయ ఆరోగ్య పరిరక్షణ సమితి” వారు నిర్వహించిన సదస్సులో 80 దేశముల నుండి కూడివచ్చిన ప్రతినిధులతో పాలుపొందే అవకాశం కలిగించిరి. అంతేగాక 2001లో అబుదాబి మరియు యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్‌సలో జరిగిన “ జాతీయ ఆరోగ్య పరిరక్షణ సమాఖ్య” నందు వాక్య పరిచర్యచేయు భాగ్యము నాకు కలిగెను.

13. సహో. విజయ భాస్కర్‌గారు – వీరు నన్ను హగ్గయి రీజనల్ డైరెక్టర్‌కు నన్ను పరిచయం చేయగా వారి ద్వారా 2005 సం॥లో సింగపూర్ నందు జరిగిన ‘హగ్గయి సెమినార్’ లో 30 దేశాలనుండి వచ్చిన ప్రతినిధులతో కలిసి ఒక మాసం వాక్య తర్ఫీదు పొందే అవకాశం కలిగెను.

14. డా॥ చిగురుపాటి డేవిడ్‌గారు మరియు డా॥ జోసఫ్ పోతూరిగారు – వీరు 1995 సం॥లో అమెరికా నందలి 8 రాష్ట్రాలలో జరిగిన ‘క్రిస్టియన్ ఫ్యామిలీ కాన్ఫరెన్స్’ లందు పాలుపొందే అవకాశం నాకు కలుగజేసిరి. అంతేకాక ఓహియో రాష్ట్రమందలి సిన్‌సినాటి నందలి ‘టెంపుల్ బాప్టిస్టు బైబిల్ కళాశాల’ను దర్శించితిని.

15. కీ.శే. సహో. సి.సామ్యేలుగారు ఇండియాలోని కలకత్తా, డార్జిలింగ్, పశ్చిమ బెంగాల్ నందలి కాలింపాంగ్‌లలో వాక్య పరిచర్య చేయుటకు నన్ను పరిచయం చేసిరి.

16. సహో. ఫిలిప్ గారు నన్ను సహో. ఎడ్డి విలియమ్స్‌గారికి

సిఫారసు చేయగా, వారు నన్ను పంజాబ్ రాష్ట్రంలోని పఠాన్‌కోట్, ఫరీదాబాద్, అమృతసర్ మరియు న్యూఢిల్లీలలో వాక్యపరిచర్య చేయు అవకాశం కల్పించిరి.

17. డా॥ పాల్ దేవకుమార్‌గారు – వీరు నాకు బాల్య స్నేహితులు. వీరు నన్ను కర్నాటక రాష్ట్రమందలి బెంగుళూరు, పంజాబ్‌నందలి అమృతసర్, జమ్ము కాశ్మీర్ నందలి కొన్ని సంఘములలో వాక్య పరిచర్య చేయుటకు నన్ను ప్రోత్సహించిరి. అంతేగాక ఇండియాలోని వాఘా సరిహద్దునందలి పాకిస్తాన్ సరిహద్దును వీక్షించుటకు, అమృతసర్ నందలి స్వర్ణ దేవాలయమును దర్శించుటకు మరియు గురుద్వార్ నందు సిక్కు మతస్థులు ఏవిధంగా ఆరాధన చేతురో చూచుటకు నన్ను ప్రేమతో కొనిపోయిరి.

18. కీ.శే. సహో. కుమార్ దాస్‌గారు – వీరు నన్ను ప్రేమతో ప్రోత్సహించుటయే గాక, వారి గృహమునందు తదుపరి కువైట్‌నందలి చర్చి కాంపౌండ్‌నందు నాకు శ్రేష్ఠ ఆతిథ్యమిచ్చిరి.

19. సహో. యేసుపాదంగారు – హైదరాబాదు నందు కొన్ని సంఘములకు నన్న పరిచయం చేయుటయేగాక, 'ప్రపంచ తెలుగు క్రైస్తవ పరిచర్య' నందు నన్ను ఎంతగానో ప్రోత్సహించిరి.

20. సహో అరుళ్‌రాజ్‌గారు – వీరు నన్ను నాగర్‌కోయిల్, కన్యాకుమారి మరియు తమిళనాడు రాష్ట్రమందలి రెండుచోట్ల జరిగిన సువార్త సభలలో వారితో పాటు పాలుపొంది పరిచర్య చేయుటకు అవకాశం కలుగజేసిరి.



21. చెన్నైకు చెందిన సహో. జాషువాగారు, నేను కొందరు విశ్వాసులతో కలిసి కేరళ ప్రాంతములో సువార్తీకరణలో పాలుపొందే అవకాశం కలుగజేసిరి.

22. సహో.జడ్సన్ మరియు శ్రీమతి ప్రీతి జడ్సన్ – వీరి స్వస్థలమైన వరంగల్ దర్శించుటకు, చిత్తూరునందు జరిగిన సువార్త సభలలో పాలుపొందుటకు నన్ను ప్రేమతో ఆహ్వానించిరి.

23. సహో. హేరీ గోమ్స్ గారు – వీరు నన్ను కోయంబత్తూరు నందలి సంఘమునకు ఆహ్వానించుటయే గాక నిజామాబాద్ మరియు భీమవరంలలో వారు నిర్వహించిన సభలలో పాలుపొందు అవకాశం నాకిచ్చిరి.

24. సహో. జెర్మియాగారు – పరిచర్య కొరకు వారితోపాటు అండమాన్ దీవులకు నన్ను తోడ్కొని వెళ్లిరి.

25. కీ.శే.సహో.ప్రకాశరావుగారు–ఆంధ్రలోని ముకుందవరంలో నా జీవితంలో ప్రప్రథమముగా సభలలో వాక్యపరిచర్య చేయు అవకాశం నాకిచ్చిరి.

26. సహో.దేవసహాయంగారు – దిగమర్రునందు నా మేనమామగారు ఒకప్పుడు సంఘ కాపరిగా పరిచర్య చేసిన సంఘములో వాక్య పరిచర్య చేయు అవకాశం నాకిచ్చిరి.

27. రెవ. అగస్టీన్ గారు – నా తండ్రి జన్మించినది మొదలు వివాహం వరకు సభ్యులుగా ఉండిన ఒంగోలునందలి బాప్టిస్ట్ సంఘమునకు నన్ను పరిచయం చేసిరి.

28. సీనియర్ పాస్టరు జెర్రి జాండ్రస్త్రాగారు – నా కుమారుడు ఐజక్ ఆస్ట్రేలియా నందలి సిడ్నిలో బైబిలు కళాశాల నందు చదువుటకు ప్రోత్సహమిచ్చిరి.

29. రెవ. గాబ్రియేలు గారు, నన్ను ఆకివీడు నందలి విశ్వాసుల ప్రార్ధనా సహవాసమునకు పరిచయం చేయగా వారు నిర్వహించే రెండు వార్షిక సభలలో సుమారు 50వేల మంది ప్రజలకు వాక్యపరిచర్య చేయు భాగ్యం నాకు కలిగెను. అంతేగాక భీమవరం మరియు కొట్టాడలలోని లూథరన్ సంఘములలో, కాకినాడ మరియు అప్పన రాములు లంకలలో వాక్యపరిచర్య చేసితిని.

30. సహో.కృపానంద్ డాకేగారు మరియు సహో. స్టీఫెన్ పిల్లిగారు – అంతర్వేదిపాలెం నందు పరిచర్య చేయుచున్న బిషప్ సామ్యేల్ ఫిన్నిగారికి నన్ను పరిచయం చేయగా సుమారు 10వేల మంది ప్రజలు పాలుపొందిన రెండు వార్షిక సభలలో వాక్య పరిచర్య చేయు ధన్యత నాకు కలిగెను.

31. అనేకమంది దైవసేవకులకు ఆంగ్లమునుండి తెలుగునకు, తమిళమునుండి తెలుగునకు వర్తమానములు తర్జుమా చేయుటకు ప్రభువు కృపనిచ్చెను.



32. సహోదరుడు డా॥ ఐజయాగారు, నేను జన్మించిన గుంటూరు పట్టణమునందు గుంట గ్రౌండ్స్‌లో నిర్వహించిన మహాసభలలో వాక్యపరిచర్య చేయుటకు అవకాశము కల్పించిరి.

33. కీ.శే. సహో. డేవిడ్ ప్రభాకర్‌గారు – గుంటూరు నందలి కొన్ని సంఘములతో సహవసించి, వాక్యపరిచర్య చేయు అవకాశం కలుగజేసిరి.

34. సహో. జోసఫ్‌గారు – తూ॥గో॥ జిల్లాలోని శంకరగుప్త సంఘమునకు పరిచయం చేయగా సుమారు 5వేల మంది కూడివచ్చిన వార్షిక సభలలో వాక్యపరిచర్య చేయు అవకాశం నాకు కలిగెను.

35. సహో. ఆశీర్వాదంగారు దుబాయ్‌లో గిడియన్స్ ఇంటర్నేషనల్ తరపున జరిగిన నాయకుల సదస్సులో పాల్గొనుటకు అవకాశమిచ్చిరి.

36. సైప్రస్ దేశమందు జరిగిన సంఘకాపరుల సదస్సులో పాల్గొనుటకు తెలుగు క్రైస్తవ సంఘము, కువైట్‌వారు అవకాశమిచ్చిరి.

37. సహో.కురివిల్ల గారు – తమిళనాడు రాష్ట్రమందలి కోయంబత్తూరులోని వారి సంఘమందు వాక్య పరిచర్య చేయు అవకాశం ఇచ్చిరి.

38. రెవ. సి.సామ్యేలు గారు - హైదరాబాదునందలి బాప్టిస్ట్ సంఘమందు వాక్యపరిచర్య చేయుటకు అవకాశం కలుగజేసిరి.

39. సహో.మనోహర్‌గారు - కువైట్‌నందలి మరాఠీ సంఘమునందు వాక్యపరిచర్య చేయుటకు నాకు అవకాశం ఇచ్చిరి.

40. సహో.వర్గీస్‌గారు - బెహ్రాయిన్ నందలి మలయాళీ సంఘమునందు వాక్యపరిచర్య చేయుటకు నాకు అవకాశం కల్పించిరి.

41. సహో. సామ్యేలు గారు - కువైట్‌నందలి కన్నడ సహవాసమునందు వాక్యపరిచర్య చేయు ధన్యత నాకు కల్పించిరి.

42. బిషప్ సుధీర్‌కుమార్ గారు - ఆంధ్ర రాష్ట్రమందలి నల్గొండ ప్రాంతంలోని ఆదివాసి ప్రజలు నివసించే తండాలలో సువార్త పరిచర్య చేయుటకు అవకాశం కలుగజేసిరి.

43. సహో. జోసఫ్ మోజెస్‌గారు - విశాఖపట్టణం పరిసరాలలో కొండ ప్రాంతాలలో నివసించే ఆదివాసి ప్రజలను దర్శించుటకు వారిమధ్య వాక్యపరిచర్య చేయుటకు నాకు అవకాశం కల్పించిరి.

44. సహో.డేవిడ్‌గారు - నేను బిడ్డగా దేవునికి ప్రతిష్ఠించబడిన చెన్నైనందలి 'తెలుగు బాప్టిస్ట్ సంఘమందు' వాక్యపరిచర్య చేయుటకు అవకాశమిచ్చిరి.



45. సహో. రమేష్ పాండియన్ దంపతులు - వాక్యసందేశాలను తమిళం నుండి ఆంగ్లం మరియు తెలుగు భాషలలోనికి అనువదించుటకు వీరు నన్నెంతో ప్రోత్సహించిరి. కువైట్‌లోని వైన్‌యార్డ్ సంఘములో కొన్ని సంవత్సరాల సహవాసం నాకెంతో దీవెనకరమాయెను.

46. కువైట్ దేశమందలి అనేక తెలుగు క్రైస్తవ సంఘముల సీనియర్ పాస్టర్లు, పాస్టర్లు, అధ్యక్షులు, సంఘపెద్దలు నన్నెంతో ప్రేమించి కువైట్‌లోని సంఘములలో ప్రభు పరిచర్య చేయుటకు ద్వారాలు తెరచిరి.

47. నా కుమారుడు మాత్యూస్ - వేన్‌కోవర్, కెనడానందలి కోస్టల్ చర్చ్ సీనియర్ పాస్టరుగారికి పరిచయం చేయగా ఒక మాసం ఆ సంఘముతో సహవసించుటకు అవకాశం నాకు దొరికెను.

48. నా కుమారుడు ఐజాక్ - ఆస్ట్రేలియా నందలి సిడ్నీలోని 'హిల్‌సాంగ్' చర్చి సీనియర్ పాస్టరు గారికి నన్ను పరిచయం చేయగా 2 వారములు వారితో సహవసించుటకు అవకాశం నాకు కలిగెను.

49. బిషప్ పి. జాన్‌లాజరస్ - రాజమండ్రిలో రాక్ చర్చి వార్షిక సభలలో వాక్య పరిచర్య చేయు ధన్యత నాకు కలుగజేసిరి.

50. సహో. జోసఫ్ జయబాబు - రావులపాలెం నందు జరిగిన యవ్వనస్థుల సదస్సునందు వాక్యమందించే ధన్యత నాకు కలుగజేసిరి.

నా పరిచర్యను గూర్చిన లిఖితపూర్వక వృత్తాంతం లేనందున నాకు జ్ఞాపకమున్నంతవరకు కొందరి పేర్లను పైన పేర్కొంటిని. ఎవరినైనను పొరపాటున మరచినచో ప్రేమతో నన్ను మన్నించవలెనని కోరుచున్నాను. వీరేకాక అనేకులు నన్ను ప్రేమించి, నాకొరకు ప్రార్థించుటలోను, సువార్త పరిచర్యలో ప్రోత్సహించుటలోను నాతో పాలివారైరి. వారికందరికి మనసారా వందనములు తెలియజేయుచున్నాను.

దేవని మహాకృపను బట్టి 1957 సం॥ మొదలు 1970 వరకు 13 సం॥లు యెహోవా షమ్మా, చెన్నై-ఇండియా సంఘముతో సువార్త పనిలో (Out reach) పాలుపొందిన పిదప నేను నా భార్య జోహన్నాతో కలిసి 2007 వరకు కువైట్‌లో చేసిన పరిచర్య వివరాలు ఈ క్రింద పొందుపరుచుచున్నాను.

| | |
|---|---|
| 1971 - 2007 : | తెలుగు క్రైస్తవ సంఘం |
| 1970 - 1995 : | ఆరాధన సహవాసము |
| 1970 - 1985 : | తమిళ క్రైస్తవ సంఘం |
| 1972 - 1977 : | సన్‌షైన్ అవర్ సండేస్కూలు |
| 1998 - 2007 : | బైబిలు కళాశాల |
| 2001 - 2007 : | ప్రపంచ తెలుగు క్రైస్తవ పరిచర్యలు |

పైనుదహరించబడిన పరిచర్యలు ఒకేసారి, కొన్నిసార్లు రెండు మూడు పరిచర్యలను ఆయా సంవత్సరములయందు జరిగించితిని.



దేవుని పరిచర్యలో పాలుపొందుచూ నేను పనిచేసిన ఉద్యోగ వివరాలు క్రింద పొందుపరుచుచున్నాను.

| | |
|---|---|
| 1966 - 1967 : | కార్పొరేషన్ - చెన్నై |
| 1968 - 1970 : | ఎంప్లాయీస్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ - చెన్నై |
| 1971 - 1972 : | నేషనల్ బ్యాంక్ ఆఫ్ కువైట్ |
| 1973 - 1977 : | యునైటెడ్ ట్రేడింగ్ గ్రూప్ (ఫారిన్ ఎక్స్‌ఛేంజ్) కువైట్ |
| కొన్నివారములు : | అరబ్ ఇన్‌వెస్ట్‌మెంట్ కంపెని, రియాద్, సౌదీ అరేబియా |
| కొన్నిమాసములు : | కువైట్ ఇన్‌వెస్ట్‌మెంట్ కంపెని, బెహ్రయిన్ |
| 1977 - 2007 : | కువైట్ ఇన్వెస్ట్‌మెంట్ కం॥ కువైట్ |

కువైట్‌లో ఒంటరిగా ఆరంభమైన నా జీవిత పయనంలో కుటుంబ బాధ్యతలు పెరగనారంభించెను. క్రమేణా మాకు ఇద్దరు కుమారులు, ఇద్దరు కుమార్తెల మరియు ఒక మనుమడు, ఇద్దరు మనుమరాండ్రు కలిగిరి.

ఒక సంవత్సరంలో 2 నెలల కాలము కువైట్ దేశమునకు వెలుపల కొన్ని దేశాలలో పరిచర్య చేయు గొప్ప ధన్యత నాకు కలిగెను. అంతేకాక కువైట్‌నందు సంపూర్ణ సేవ 3 నెలలు (40 వారాంతములలో ప్రతివారము 2 దినములు మరియు 10 సెలవు దినములు) మరియు 7 నెలలు (నా ఉద్యోగ పనివేళలు ఉదయం 7.30 నుండి మధ్యాహ్నం 3 గం॥ల వరకు పనిచేసిన తదుపరి)

మిగిలిన సమయమును నా శక్తికొలది దేవుని పనికొరకు వినియోగించుటకు ప్రభువు సహాయము చేసెను.

కువైట్‌లో వున్న నా పెద్ద కుమార్తె హన్నా, అల్లుడు మనీష్ లకు నా ప్రత్యేక వందనములు. ప్రియ మనుమరాలు సుజన్న, మనుమడు మలాకీలకు నా దీవెనలు.

కెనడానందలి వేన్‌కోవర్‌లో ఉన్న నా జ్యేష్ఠకుమారుడు మాత్యూ, కోడలు జినీలకు నా ప్రత్యేక వందనములు. ప్రియ మనుమరాలు జియాన్ జారాకు నా దీవెనలు.

యునైటెడ్ అమిరేట్స్ నందలి దుబాయ్‌లో ఉన్న నా కుమార్తె లిడియాకు నా వందనములు.

ఆస్ట్రేలియానందలి సిడ్నీలో ఉన్న నా కుమారుడు ఐజక్, కోడలు కార్లాకు నా ప్రత్యేక వందనములు.

వీరంతా మారుమనస్సు అనుభవము కలిగి నాతో నిలచి, నా కొరకు ప్రార్థించి, తండ్రిగా వారితో నేను గడుపవలసిన సమయములను దేవుని కొరకు త్యాగం చేయుటయే గాక, కుటుంబ వనరులను సహితం ప్రభు పరిచర్యలో వాడుటకు ఇష్టపడి, ఆయన రాజ్య విస్తరణలోను, కువైట్ మరియు కొన్ని దేశాలలోని సంఘములకు క్షేమాభివృద్ధి కలుగుటకు కారకులైరి.

అంతేకాక, కొన్ని దేశాలలోని నా ఆత్మీయ సహోదరీ సహోదరులు, నాకొరకు ప్రార్థించి ప్రోత్సహించుటయే గాక, సువార్త పరిచర్యకు ద్వారములు తెరచిన విధమునుబట్టి వారికి నేనెంతో వందనీయుడను.



ప్రతి పురుషుని విజయం వెనుక ఒక స్త్రీ వుండునని చెప్పబడినట్లు నాకు దేవుడు ఇచ్చిన బహుమానంగా భావించు నా భార్య జోహన్నాను బట్టి, ఆమె పరిచర్యలో నాతో పాటు చేసిన త్యాగమును బట్టి, నాతోపాటు సువార్త సేవలో కొన్ని దేశములు పర్యటించిన విధమును బట్టి దేవునినెంతో స్తుతించుచున్నాను. ప్రస్తుతము జోహన్న కువైట్‌నందలి బైబిలు కళాశాలకు వైస్-ప్రెసిడెంటుగాను, తెలుగు క్రైస్తవ సంఘము యొక్క స్త్రీల సహవాసమునకు లీడర్‌గాను, ముఖ్య బాధ్యతలు నిర్వర్తించుచున్నారు. గత కాలమందు సన్‌షైన్ అవర్ (Son - Shine Hour) సండే స్కూలు ఉపాధ్యాయురాలిగా అనేక సంవత్సరములు పనిచేయుటయే గాక కువైట్ నందలి 'తెలుగు క్రైస్తవ సంఘం' యొక్క సండేస్కూలు విభాగానికి అధ్యక్షురాలిగా రెండు సంవత్సరాలు పనిచేసిరి. మరియు నాతోపాటు 7 సంవత్సరములు పాస్టరమ్మగాను, మరి 5 సంవత్సరములు సీనియర్ పాస్టరమ్మ గాను దేవుని సేవలో పాల్గొనుచున్నారు. మరి ముఖ్యంగా ఈమె ప్రార్థనాపరురాలు.

నేను, నా భార్య జోహన్నా ఈ క్రింది కొన్ని సందర్భములలో ఒకరిగాను, మరికొన్ని సందర్భములలో కలిసి పాలుపొందుటకు లేదా పరిచర్య చేయుటకు దేవుడు అవకాశమిచ్చినాడు.

1. గ్లోబల్ కాన్ఫరెన్స్ - కువైట్
2. గల్ఫ్ కాన్ఫరెన్స్ - అబుదాబి
3. గ్లోబల్ కాన్ఫరెన్స్ - హైదరాబాద్
4. సేవకుల సదస్సులు - వరంగల్, మెదక్, వికారాబాద్ మరియు నరసాపురం

5. స్త్రీల సదస్సులు – కడప, పాలకొల్లు, గుంటూరు
6. యౌవనుల సదస్సు – బెంగుళూరు
7. బాలల సదస్సు – బెంగుళూరు

మెదక్‌నందలి చారిత్రాత్మక, ప్రఖ్యాతి గాంచిన సంఘకాపరికి నన్ను పరిచయం చేసిన డా॥ సదానందం గారికి నా ప్రత్యేక వందనములు.

కీ॥శే॥ దైవసేవకులు సహో. భక్తసింగ్‌గారు జనవరి 1969లో వెల్లూరులో జరిగిన యౌవనుల సదస్సులో దేవుని చిత్తమునకున్న 7 ప్రాముఖ్యతలు, దానిని కనుగొనుటకు 7 మార్గములు, దానిని కనుగొన్నామో లేదో తెలుసుకొనుటకు 7 రుజువులను గూర్చి నేర్పిరి. నేను చెన్నయ్ తిరిగి వచ్చిన వెంటనే, కువైట్‌నకు వచ్చు అవకాశం నాకు కలుగగా తదుపరి 18 నెలలు అనుదినము ఆసక్తితో ఆ విషయం ప్రార్థించితిని. చివరికి ఆదికాం. 12:1,2,3 వచనములనుండి ఒక ఆశీర్వాదకరమైన వాగ్దానము నాకు రాగా 1970 సంవత్సరంలో నేను కువైట్ దేశము వచ్చితిని.

యెహోవా
" నీవు లేచి నీ దేశమునుండి
నీ బంధువుల యొద్దనుండి
నీ తండ్రి యింటనుండి బయలుదేరి నేను నీకు చూపించు దేశమునకు వెళ్లుము.

ఎ) నిన్ను గొప్ప జనముగా చేసెదను
బి) నిన్ను ఆశీర్వదించెదను
సి) నీ నామమును గొప్ప చేసెదను
డి) నీవు ఆశీర్వాదముగా నుందువు.
ఇ) నిన్ను ఆశీర్వదించువారిని నేను ఆశీర్వదించెదను.
ఎఫ్) నిన్ను దూషించువానిని శపించెదను.
జి) భూమియొక్క సమస్త వంశములు నీయందు ఆశీర్వదించ బడునని అబ్రహాముతో అనెను.



దేవుడు నాకిచ్చిన వాగ్దానమును నా వ్యక్తిగత, కుటుంబ, సంఘ, వృత్తి జీవితాలలో నన్ను ఆశ్చర్యకరమైన రీతిగా నెరవేర్చుచున్నాడని నేను యదార్థముగా, వినయముతో చెప్పగలను. దినములు జరుగుచుండగా ఈ వాగ్దానము నెరవేర్పును నా జీవితములో ఇంకను చూడబోవుచున్నాను. ఆయన ప్రశస్త నామమునకే మహిమ కలుగును గాక ! ఆమెన్ !

అపో. డా॥ లివింగ్‌స్టన్ గద్దె, బ్రదర్ స్వామిదాస్ కండెల మరియు కీ॥శే॥ బ్రదర్ మోజెస్ బండి, వీరు 1971 సెప్టెంబర్‌లో తెలుగు క్రిస్టియన్ కాంగ్రిగేషన్ కువైట్‌లో ప్రారంభించుటకు ముందు ప్రతి బుధవారం సాయంత్రం 9 నెలల పాటు వారితో కలిసి ప్రార్థించుటకు నాకు అవకాశము కలుగజేసినందుకు వీరికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియపరుచుచున్నాను.

మాకొరకు, పరిచర్య కొరకు మీ ప్రార్థనలు నిత్యం కోరుతూ ...
శెలవు.

ఇట్లు ప్రేమతో ...

**జాన్ సోమయ్య**

సీనియర్ కాపరి : తెలుగు క్రైస్తవ సంఘం, కువైట్
ప్రెసిడెంట్ : తెలుగు క్రైస్తవ వేదాంత విద్యాలయము, కువైట్
అధ్యక్షుడు : గ్లోబల్ తెలుగు క్రైస్తవ పరిచర్యలు, కువైట్ విభాగం
సీనియర్ ఆఫీసర్ : కువైట్ ఇన్‌వెస్ట్‌మెంట్ కంపెనీ, కువైట్

Email : johnsomaiah@gmail.com,
www.tcckuwait.com
Tel : 9700949 (country code 965)